www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 30 జూన్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



నేడు విద్యుత్ భవన్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్ర ప్రభుత్వ ఒత్తిడులకు తలొగ్గి విద్యుత్ సంస్కరణల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం విద్యుత్ భవన్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుంచి ట్రూ ఆప్ ఛార్జీలు, సర్దుభాటు చార్జీలు, సర్వీస్ ఛార్జీలు, ఇలా వివిధ రకాల ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీల పెంపుదలను వ్యతిరేకిస్తూ నగరంలో ఇప్పటికే దశల వారీగా నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. కేంద్ర కమిటీ పిలుపు మేరకు విద్యుత్ భవన్ ఎదుట నిర్వహించే ధర్నాకు నగరంలోని అన్ని డివిజన్ల ప్రాంతాల నుంచి వామపక్ష పార్టీల సభ్యులు, మద్దతు దారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

'అమ్మఒడి'కి ఎదురుచూపులు..!

అమ్మఒడి పథకం ప్రతేడాది బలహీనపడుతోంది. రోజుకో నిబంధనలు పెట్టి, కోతలు పెడుతున్నారు. ఓవైపు ఫీజులు భారీగా పెరిగిపోవడంతోపాటు, ధరలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. పిల్లల చదువులు తల్లిదండ్రులకు భారీగా మారుతున్నాయి. 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలో బాగంగా తొలి ఏడాది ఒక్కో విద్యార్థికి రూ.15 వేలు ఇచ్చారు. తరువాత దానిని రూ.13 వేలకు తగ్గించారు. తొలి ఏడాది రూ.330 కోట్లు ఇచ్చిన ప్రభుత్వం ఈ ఏడాది దానిని రూ.292 కోట్లకు తగ్గించారు. సుమారు రూ.38 కోట్లు తగ్గించారు. విద్యాశాఖకు ఎలాంటి ప్రమేయమూ లేకుండా సచివాలయ పరిధిలోనే అమ్మఒడి సాగుతోంది..

- భారీగా కోతలు
- అంతా సచివాలయల పరిధిలోనే ..
- విద్యాశాఖ నామమాత్రం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అమ్మఒడి పథకాన్ని నీరు గార్చుతున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ పథకాన్ని రకరకాల నిబంధనలతో తగ్గిస్తున్నారు. 2019లో ఎన్నికల సమయంలో ప్రతి బిడ్డకూ అమ్మఒడి ఇస్తామని ప్రకటించారు. 2019-20 ఏడాదిలో కుటుంబానికి ఒక్కరికే ఇస్తామంటూ మెలికపెట్టారు. జిల్లా వ్యాపితంగా 2.20 లక్షల మంది విద్యార్థులకు అ ఏడాది రూ.330 కోట్లు నిధులు విడుదల చేశారు. 2020-21 సంవత్సరంలో 2.43 లక్షల మంది విద్యార్థులకు రూ.365 కోట్లు విడుదల చేశారు. 2021-22లో కొత్త నిబంధనలు తీసుకొచ్చారు. రెండు లక్షల మంది విద్యార్థులకు రూ.200 కోట్లు ఇచ్చారు.300 యూనిట్ కరెంట్ వాడకంతోపాటు, నాలుగు చక్రాల వాహనం, నగరంలో వెయ్యి గజాల ఇంటి స్థలం అంటూ పెండింగ్ పెట్టారు. గతంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో అమ్మఒడి పథకాన్ని పరిశీలిస్తుండగా దానిని గ్రామ సచివాలయాలకు బదిలీ చేశారు. వాలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి కెవైసి తీసుకున్నారు. అమ్మఒడి పథకం వస్తుందని చెప్పారు. ఈ ఏడాది 2022-23 సంబంధించి 1.94 లక్షల మంది విద్యార్థులకు రూ.292 కోట్లు జమచేశారు. బుధవారం రాత్రికే అందరి బ్యాంక్ ఖాతాల్లో జమచేశారు. ఈ ఏడాది సుమారు 5,324 మంది అమ్మఒడి నుంచి తగ్గించారు.కారణాలు తెలియకపోయినా ఇదిగో అదిగో అంటూ మభ్యపెడుతున్నారు. వారం తల్లిదండ్రులు సచివాలయాలు చుట్టూ తిరుగుతున్నారు. మళ్లీ పత్రం అందజేస్తే చూస్తామని చెబుతున్నారు. వారం పదిరోజుల్లో నగదు పడుతుందని చెబుతున్నా వచ్చే అవకాశాలు కనిపించడం లేదని తెలుస్తోంది. వచ్చే ఏడాదికి ఎన్నికలు రానుండడంతో మళ్లీ అమ్మఒడి వచ్చే అవకాశాల లేవని తెలుస్తోంది. అమ్మఒడి తగ్గించంపై డిఇఒను అడగగా తనకు ఏమీ తెలియదని, ఎలాంటి సమాచారం తమ వద్ద లేదని, అంతా సచివాయాల పరిధిలోనే సాగుతుందని చెప్పారు.

ఎందుకు ఆగిందో తెలీదు..

సుబ్బమ్మ, నెల్లూరు

మా బాబుకు మూడేళ్లు అమ్మ ఒడి పండింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు మాలో వచ్చిన మార్పు ఏమీ లేదు. కరెంట్, ఇళ్లు, వాహనాలు ఏమీ లేవు అయినప్పటికీ మాకు అమ్మఒడి రాలేదు. అడిగితే సమయం ఉంది. వారం పది రోజుల్లో పడు తుందని చెబుతున్నారు. మా పక్కవారికి అందరికీ వచ్చింది. ఎందుకు తొలగించారో తెలియడం లేదు.

విద్యుత్ షాక్‌తో ఇద్దరు మృతి

ప్రజాశక్తి-కలిగిరి

విద్యుత్ షాక్‌తో ఇద్దరు మృతిచెందారు. ఈ దుర్ఘటన జిల్లాలోని కలిగిరి మండలం, కుమ్మర కొండూరు గ్రామంలో గురువారం జరిగింది. స్థానికుల సమా చారం మేరకు.. పొలంలో విద్యుత్ మోటారుకు రిపేరు చేసి కరెంట్ సర్వీస్ వైరు స్తంభానికి కడుతుండగా దగ్గరగా ఉన్న 11కెవి లైన్ తగిలి కంచెం రెడ్డి మల్లికార్జున రెడ్డి రైతు (45) వేల్పుల నారాయణ ఎలక్ట్రీషియన్ (37) ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎస్.ఐ సూర్య ప్రకాష్ రెడ్డి, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం కావలి ఏరియా వైద్య శాలకు తరలించారు. గ్రామస్తులు మాట్లాడుతూ చనిపోయిన ఇద్దరు నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు. మృతుడు కంచెంరెడ్డి మల్లికార్జునరెడ్డికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలున్నారు. మృతుడు వేల్పుల నారాయణకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

సంఘటనా స్థలంలో విలపిస్తున్న మృతుల బంధువులు

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం : జనసేన

ప్రజాశక్తి-నెల్లూరు

నగర నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 313వ రోజున 9వ డివిజన్ నవాబుపేట నజీర్ తోటలో చేపట్టారు. గురువారం ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికి వెళ్ళిన కేతంరెడ్డి ప్రజా సమస్యలను అధ్యయనం చేసి ఆ సమస్యల పరిష్కారం దిశగా తమవంతు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ అడ్డగోలు విధానాలతో విసిగి వేసారి పోయిన ప్రజలందరూ పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రిగా కావాలని బలంగా కోరుకుంటున్నారని అన్నారు. వారాహి విజయ యాత్రకి వస్తున్న స్పందన చూసి అధికార వైసిపికి కంటి మీద కునుకులేకుండా పోతోందన్నారు. రానున్న ఎన్నికల అనంతరం ఏది ఏమైనా సరే ప్రజలందరి ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కానున్నారని, ఇందులో తమకు ఎలాంటి సందేహాలు లేవని కేతంరెడ్డి అన్నారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి

నేడు లోకేష్ సర్వేపల్లి ఎంట్రీ..!

భారీ ఏర్పాట్లలో 'సోమిరెడ్డి '

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేడు సర్వేపల్లి నియోజవర్గానికి రానున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఆత్మకూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట, గూడూరు నియోజవర్గాల్లో పాదయాత్ర నిర్వహించారు. నేడు గూడూరు నియోజవర్గం పూర్తి చేసుకొని సర్వేపల్లి నియోజవర్గానికి రానున్నారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో ఆయన భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. నేడు సాయంత్రం 4 గంటలకు చిల్లకూరు మండలం వరగలి గ్రామం నుంచి బయలు దేరి, వరగలి బిసి కాలనీ, సింహపురి ఫవర్ ప్రాజెక్టు, లింగవరం, తమ్మినపట్నం, గుమ్మళ్లదిబ్బ ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహిస్తారు. అక్కడ నుంచి 6.45 నిమిషాలకు నెల్లూరు జిల్లాలోని సర్వేపల్లి నియోజవర్గం కృష్ణాపట్నం పోర్టు నార్త్ గేటు వద్దకు రాగానే జిల్లా నేతలు స్వాగతం పలకనున్నారు. అక్కడ నుంచి గోపాలపురం చేరుకుంటారు. రాత్రికి అక్కడే బస చేస్తారు. లోకేష్ రాక సందర్భంగా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. సర్వేపల్లి తర్వాత 2వతేదీ కాకుపల్లి వద్ద నెల్లూరు రూరల్ నియోజవర్గంలో అడుగుపెట్టనున్నారు.

తోటపల్లిగూడూరులో..

'జగనన్న సురక్ష' అమలుపై సూచనలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : సురక్ష పథకం కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ హమీద్ గురువారం సర్వే ప్రక్రియను పరిశీలించారు. మండంలోని పేడూరు సచివాలయం పరిధిలోని 3, 4 క్లస్టర్లో ఇంటింటా నిర్వహించిన సర్వేను తహశీల్దార్ పరిశీలించారు. తోటపల్లి గూడూరు బిట్-1 సచివాలయం పరిధి కిందకు వచ్చే 3వ క్లస్టర్లో తహశీల్దార్ హమీద్ ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. వాలంటీర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం జగనన్నకు చెబుదాం.. ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారంపై ఆర్ఐ సునీల్ రెడ్డి, వీఆర్వోలతో హమీద్ సమీక్ష నిర్వహించారు.విఆర్ఒలుచలపతి, శ్రీనివాసులు, రవీంద్రారెడ్డి ఉన్నారు.

ఉలవపాడు :మండలంలోని పెద పట్టపు పాలెం , చాకిచెర్ల సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లకు ఎంపిడిఒ, తహశీల్దార్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.చాకిచెర్ల, పెదపట్టపాలెం గ్రామ పెద్దలు వాలంటీర్లు సచి వాలయ సిబ్బంది ,సర్పంచులు, ఎంపిటిసిలు చాకిచెర్ల పెదపట్టపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కందుకూరు :స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన విజయవాడలో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ వాల్‌పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరిం చారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా అమలు చేయాలని, వడ్డీలేని రాయితీ ఇవ్వాలని, పంటలకు మద్దతు ధర ప్రకటించాలని, సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని భూ సమస్యని పరిష్కరించాలన్నారు. సొసైటీలను బలోపేతం చేయాలన్నారు. ఉచిత విద్యుత్ అమలు చేయాలని మోటార్లకు మీటర్లు పెట్టే ప్రతిపాదన విరమించుకోవాలని కోరారు. సిఐటియు పట్టణ నాయకులు ఎస్ఎ గౌస్ జి శ్రీనివాసులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకలుఉ

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : అంకమ్మ తల్లిదేవాలయ పునర్‌నిర్మాణం ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి, భక్తుల సంకల్పంతో శరవేగంగా పూర్తి కావస్తోంది. ఎం ఎల్ఎ కార్యాల యంలో శుక్రవారం అమ్మవారికి కావలికి చెందిన దొడ్ల మనోహర్ రెడ్డి ధర్మపత్ని ప్రవీణ మ్మ 1 గ్రాము బంగారం అందజేశారు. వి ఆర్ కోటకు చెందిన వంకాయలపాటి శ్రీని వాసులు ధర్మపత్ని రవణమ్మ 2 గ్రాముల బంగారం విలువ చేసే నగదును రూ12,501 అంద జేశారు. కొండ సముద్రం గ్రామానికి చెందిన మన్నెం వెంకట రమేష్ ధర్మపత్ని వెంగమ్మ గ్రామ బంగారం విలువ చేసే నగదు రూ6,250 అందజేశారు. వారందరికీ ఎంఎల్ఎ మహీ ధర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తోకల కొండయ్య, మాల కొండయ్య ,పబ్బిశెట్టి శివ పాల్గొన్నారు.



'యువగళం' పాదయాత్రను జయప్రదం చేయండి : టిడిపి

ప్రజాశక్తి- వెంకటాచలం

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుండడంతో వైసిపి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని టిడిపి మండల అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్ పేర్కొన్నారు. వెంకటాచలంలోని టిడిపి కార్యాలయంలో గురువారం యువగళం పాదయాత్రను జయప్రదం చేసే నేపథ్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసర్వేపల్లి నియోజకవర్గం లోని ముత్తుకూరు మండలం గోపాలపురం వద్దకు 30వ తేదీ సాయంత్రం సాయంత్రం 4 గంటలకు అన్ని గ్రామాల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు, ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున చేరుకొని యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ఘన స్వాగతం పలుకుతారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం తథ్యమన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగే యువగళం పాదయాత్రకు మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంయుక్త సారథ్యంలో ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి బ్రహ్మరథం పట్టనున్నట్లు తెలిపారు. టీడీపీ సీనియర్ నాయకులు పార్థసారథి నాయుడు, ఖాయ్యుమ్ ఖాన్, సత్తార్ సాహెబ్, బత్తల రఘురామయ్య, మోడేబోయిన రాజేష్, యమల రాజేంద్ర, పాకం శ్రీకాంత్ రెడ్డి, శ్రీహరి, సాయి, శేఖర్, నితిన్, మహేష్ ఉన్నారు.

మాట్లాడుతున్న గుమ్మడి రాజా యాదవ్

పొదలకూరు : టిడిపి జాతీయ కార్యదర్శి లోకేశ్ బాబు యువగళం పాదయాత్ర సర్వేపల్లి నియోజక వర్గంలోకి శనివారం సాయంత్రం ప్రవేశిస్తుందని పాద యాత్రను జయప్రదం చేయాలి టిడిపి మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్, బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు అడపాలసుధాకర్ రెడ్డి, కోడూరు.పెంచల భాస్కర్ రెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం వారు ఇక్కడ మాట్లాడారు. శనివారం సర్వేపల్లి నియోజకవర్గంలోకి లోకేశ్ బాబు పాదయాత్ర కష్ణపట్నం పోర్ట్ సౌత్ గేట్ నుంచి గోపాలపురం వరకు సాగుతుందన్నారు. ఆదివారం సాయంత్రం గోపాలపురం నుంచి గమళ్ల పాలెం వరకు పాదయాత్ర జరుగుతుం దన్నారు. టిడిపి నాయకులు కోవూరు వెంకటేశ్వర్లునాయుడు, ఎస్.కె జమీర్, పి వెంకటరత్నం నాయుడు, కండే.సురేష్ యాదవ్, వి రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.

'బీద' ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ పూజలు

ప్రజాశక్తి-నెల్లూరు : టిడిపి యువజన నాయకులు 47వ డివిజన్ ఇన్‌ఛార్జి ధర్మవరం గణేష్ కుమార్ ఆద్వర్యంలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర త్వరగా కోలుకోవాలంటూ 101 టెంకాయలతో పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ధర్మవరం గణేష్ మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర రాజకీయాలలో యువగళం పాదయాత్రలో ఎంతో చురుకుగా నిరంతరం కష్టపడుతూ కీలక పాత్ర పోషిస్తున్నటువంటి తమ ప్రియతమ నాయకులు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీదరవిచంద్ర ప్రమాదవశాత్తు గాయపడ్డారన్నారు. నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయన త్వరగా కోరుకోవాలని పూజుల చేపట్టారు. కల్వకుంట భాస్కర్ ,కొత్తూరు రమణయ్య , రాళ్ల సురేష్ , సరోజనమ్మ , కోటపాటి రాజ , అద్దంకి చంద్రశేఖర్ , సిద్ధకళాచారి , గోపి రమేశ్ , చంద్ర , సురేంద్ర సింగ్ , శివ , సుదా , మన్నార్ స్వామి, చిన్నసాయి యాదవ్ , మహిళలు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

'విప్రో' ఉద్యోగాలకు 'ప్రకాశం' విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు

కార్పొరేట్ రంగంలో ఉద్యోగాల నియామకం తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న వేళ ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో ఎంఎన్‌సి విప్రో ప్రాంగణ ఎంపికలు నిర్వహించడం అనుహ్య పరిణామమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య హర్ష వ్యక్తం చేశారు. గురువారం ఉదయం ప్రారంభమైన ప్రాంగణ ఎంపికలు రాత్రి వరకూ జరిగాయి. టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ నిర్వహణలో విప్రో కంపెనీకి సంబంధించిన ఐదుగురు సభ్యుల బందం వివిధ స్టేజీలలో విద్యార్థులను గ్రూపులుగా విభజించి నైపుణ్యాలను పరిశీలించింది. 2023వ సంవత్సరం బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు సుమారు 75 మంది హాజరు కాగా 30 మందిని గూగుల్ ప్రాజెక్టుకు ఎంపిక చేసి ఆఫర్ లెటర్లు ఇచ్చారని డాక్టర్ విజయ్ వెల్లడించారు. విప్రో హెచ్.ఆర్ కౌషిక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపికలో ఉద్యోగాలకు ఎంపికైన వారికి 2.2 లక్షల వార్షిక వేతనం లభిస్తుందని డాక్టర్ విజయ వెల్లడించారు. కంపెనీలో వారి పనితీరు, నైపుణ్యాల మేరకు రెండు, మూడేళ్లలో 4-5 లక్షల వేతనానికి చేరుకోవచ్చున్నారు. ఇందులో ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించిన వారిని నేరుగా గూగుల్ కంపెనీ తీసుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. గూగుల్ ఆకర్షించే స్థాయిలో కష్టపడి ఎక్కువ మంది వచ్చే ఏడాదికి విప్రో నుంచి ప్రగతిని సాధించాలని, దానికి అవసరమైన సూచనలు ప్రకాశం టెక్నికల్ డైరెక్టరు డాక్టర్ శ్రీనివాస్ ఆన్ లైన్ లో ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని రామయ్య భరోసా ఇచ్చారు. ఎన్. మాధవరావు, కె.కోటయ్యలు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన ప్రకాశం విద్యార్థులు

మంచినీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-నెల్లూరు : సంగం ఆనకట్ట సమీపంలోని ఇన్‌టేక్ వాల్ ప్రాంతంలో పూడికతీత పనులు జరుగుతున్న నేపథ్యంలో నేటి సాయంత్రం మంచినీటి సరఫరాలో అంతరాయం కలుగు తుందని నగర పాలక సంస్థ సూప రింటెండెంట్ ఇంజనీర్ టి.సంపత్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.నగర ప్రజలు ఈ ముందస్తు సమాచారాన్ని పరిగణలోకి తీసుకొని మంచి నీటిని నిల్వాలు చేసుకొని నగర పాలక సంస్థకు సహకరించాలని పిలుపు నిచ్చారు.

తొలి ఏకాదశి వేడుకలు

ప్రజాశక్తి -పొదలకూరు :తొలి ఏకాదశి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. పట్టణంలోని శ్రీనివాస లే అవుట్‌లో గోదా సమేత లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆల యంలో పలు పూజా కార్యక్రమాలు జరిగాయి. ఉభయకర్తలుగా జ్యోతి మాలాద్రి ,మంజుల దంపతులు వ్యవహరించారు.

ఘనంగా బక్రీదు వేడుకలు

ఉలవపాడులో ప్రార్థనలు చేస్తున్న ముస్లిములు

ప్రజాశక్తి- ఉలవపాడు :మండల కేంద్రమైన ఉలవపాడులో బక్రీదు సందర్భంగా గురువారం స్థానిక ఈద్గా వద్ద ముస్లిములు వేడుకలు నిర్వహించారు. మౌలానా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు బక్రీదు శుభాకాంక్షలు తెలిపారు.

పొదలకూరు : స్థానిక ఈద్గా ప్రాంగణంలో పండుగ బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని ముస్లీం సోదరులంతా సాంప్రదాయ దుస్తుల్లో ప్రార్థనలో పాల్గొన్నారు. ముస్లిం మత గురువు మౌలానా ముస్తక్ మదని సందేశమిచ్చారు.

నెల్లూరు : దర్గామిట్ట సమీపంలోని బారాషాహిద్ దర్గా ప్రాంతంలో బక్రిద్ పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని ముస్లీం మైనార్టీ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వైసిపి రూరల్ నియోజకవర్గ సమన్వయ కర్త , ఎంపి. ఆదాల ప్రభాకర్‌రెడ్డి సూచనల మేరకు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఈ ప్రార్థన కార్యక్రమంలో పాల్గొని, ముస్లీం మైనార్టీ సోదరులకు బక్రీద్ శుభాక్షాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని ముస్లీం మైనార్టీ సోదరుల మధ్య నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. కార్పొరేటర్లు సత్తార్, వైసిపి నాయకులు షేక్ రియాజ్, యాకసిరి శరత్‌చంద్ర, సిహెచ్ హరిబాబు యాదవ్, ఏసునాయుడు, మౌల, ఖలీల్, ఆలీమ్ , సిహెచ్ సూరి పాల్గొన్నారు.

నెల్లూరులోని బారా షాహిద్ దర్గాలో ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు..!

..పొల్యూషన్‌తో ఇక్కట్లు
..పొంచి ఉన్న పెను ప్రమాదం
..పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం

ఇటుక బట్టీ

ప్రజాశక్తి-అల్లూరు
మండలంలోని బోడి సత్రం, నార్త్ మోపూరు, బీరంగుంట, నార్త్ ఆములూరు గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీల నిర్మాణం చేపడుతూ ఉంటే రెవిన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మెయిన్ రోడ్డు పక్కనే ఇటుక బట్టీల వల్ల పొగ, దుమ్ము, ధూళి పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని వాహన చోదకులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. దట్టమైన పొగ కారణంగా మార్గం కనిపించకపోవడంతో అనేక ప్రమాదాల బారిన పడుతున్నామని తెలియజేశారు. ప్రధానంగా రెవెన్యూ అధికారులు ఈ సమస్యపై దష్టి పెట్టాలని కోరుతున్నారు. అంతేకాకుండా పట్టించుకోవాల్సిన అధికారులే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదంటూ ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. వ్యవసాయ భూములలో ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకపోయినా దర్జాగా ఇటుక బట్టీలు కాలుస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. మెయిన్ రోడ్ వద్దే ఇంత వ్యవహారం జరుగుతూ ఉంటే అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం ఎంతవరకు సబబని వారంటున్నారు. గతంలో ఎన్నో ప్రమాదాలు సంభవించి అనేకమంది మరణించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రధానంగా ల్యాండ్ కన్వర్షన్, పొల్యూషన్ సర్టిఫికెటు, రెవెన్యూ పర్మిషన్, లేబర్ సర్టిఫికెటు, ఇండస్ట్రీ కి సంబంధించి పంచాయతీకి పన్ను చెల్లింపు, లైసెన్స్(ఎన్‌ఓసి) అలాగే కేంద్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం రోడ్డు మార్జిన్ కి 0.9 కిలోమీటర్ దూరంలో ఇటుక బట్టి నిర్మాణం చేపట్టవలసి ఉంటుందని పూర్తి సమాచారం. వ్యాపారులు అడ్డగోలుగా వ్యవహరిస్తూ ఇటుకలను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రధానంగా కొన్ని ఇటుక బట్టీల వద్ద చిన్నపిల్లలతో పని చేస్తూ వారిని విద్యకు దూరం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రధానంగా లేబర్ అధికారులు ప్రత్యేక దష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. కొంతమంది అధికారుల చేతివాటంతో తప్పుడు పత్రాలు సష్టించి విచ్చలవిడిగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఇందులో కొంతమంది వీఆర్వోలు కొన్ని సర్టిఫికెట్లు మంజూరు చేయడం కారణంగా లాంగ్ బేరల్ తో విద్యుత్ ను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే మైనింగ్ కు సంబంధించి ఎలాంటి పర్మిషన్ లేకపోయినా ఇతర ప్రాంతాల నుండి మట్టిని తరలిస్తూ ఇదే క్రమంలో ఇరిగేషన్ కట్టలు సైతం తోవ్వేస్తున్నారని గ్రామస్తులు అంటున్నారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ చంద్రశేఖర్‌ను వివరణ కోరగా మెయిన్ రోడ్డు పక్కన ఇటుక బట్టీలు ఉండరాదని తెలిపారు. రెవెన్యూ పరంగా ఇటుక బట్టీలకు ఎలాంటి అనుమతులు లేవని పరిశీలించి తగు చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరు నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మెయిన్ రోడ్డు పక్కనే ఇటుక బట్టీలు ఉంటే అధికారులు కళ్లు లేని కబోదుల్లా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. పాదచారులు,వాహన చోదకులు నిత్యం పొల్యూషన్‌తో తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దట్టమైన పొగ, ఇసుక లాంటి దుమ్ము కళ్ళల్లో పడ్డ కారణంగా అనేకమంది ప్రమాదాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకపోయినా రోడ్డు పక్కన బట్టీలు కొనసాగిస్తూ ఉంటే చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ప్రజల ఇబ్బందులను పట్టించుకోని వ్యాపారులు తమదైన శైలిలో వ్యవహరించడం పట్ల ఆగ్రహం వ్యక్తపరిచారు. ప్రభుత్వాలు,అధికారులు ప్రజల కోసం పనిచేస్తున్నాయని ప్రచారం తప్ప ఇంకేమీ లేదన్నారు. ఎంతో మంది పేద గిరిజనులు ఇటుక బట్టీల వద్ద వెట్టి చాకిరీ చేస్తూ జీవనాన్ని సాగిస్తున్నారని వేరే గత్యంతరం లేక వారి పిల్లలు అదే పని చేస్తూ పాఠశాలకు వెళ్లే పరిస్థితి లేదని ఆయన అన్నారు. ఇకనైనా అధికారులు సత్వరమే చర్యలు చేపట్టి ఇటుక బట్టీల వ్యాపారులపై కొరడా ఝులిపించాలని కోరారు. ఈ సందర్భంగా బండ హరి రెడ్డి మాట్లాడుతూ రోడ్డు పక్కనే ఉన్న ఇటుక బట్టీల కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. పొగతో కళ్ళు కనిపించట్లేదని అలాగే శూల కళ్ళల్లో పడ్డ కారణంగా దారి కనిపించక ప్రమాదపుటంచుల్లో ప్రయాణాలు సాగిస్తున్నామని ఆయన అన్నారు. అసలే అల్లూరు-నెల్లూరు రోడ్డు అధ్వానంగా ఉందని కాగా ఇటుక బట్టీల వల్ల అనేక ప్రమాదాలు వాటిల్లుతున్నాయని తెలియజేశారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. గతంలో ఈ సమస్యను పలుమార్లు అధికారులకు విన్నవించినా నామమాత్రంగా బట్టీల వ్యాపారులతో మంతనాలు తప్ప ఇంకేమీ లేదని ఇకనైనా అధికారులు ఈ వ్యవహారంపై శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్నారు.

వన్డే ఫుట్‌బాల్ టోర్నమెంట్

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం రైల్వే స్కూల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ గ్రౌండ్ లో బక్రీద్ తొలిఏకాదశి పండుగ వన్డే ఫుట్బాల్ టోర్నమెంట్ కాంట్రా సతీష్ నాయుడు సహకారంతో నిర్వహించారు. ఈ వన్డే ఫుట్బాల్ టోర్నమెంట్లో మొత్తం ఆరు టీములు పాల్గొనగా ఫైనల్ కు చేరిన టీ నూరుల్లా, రఫీ టీమ్ తలపడగా 2 గోల్స్ తేడాతో విజేతలు నూరుల్లా టీమ్ గెలుపొందింది. రెండవ టీమ్ రఫీ 1 గోల్ తో గెలుపొందింది. వివరాల సూపర్ సీనియర్స్ పోటీలో పాల్గొన్న 2 గోల్స్ తేడాతో విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా బాపట్ల వెంకటపతి మాట్లాడుతూ యువత విద్యతోపాటు క్రీడలలో ముందుకు రావాలన్నారు.కాంట్ర సతీష్ నాయుడు స్నేహ వ్యవస్థాపకులు కాంట్రా సతీష్ నాయుడు ఈ ఫుట్బాల్ టోర్నమెంట్‌కు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యూష ,ఐంటోని, పేట శ్రీధర్ , సల్మాన్ రాజ్, నెల్సన్, ఫుట్బాల్ క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సిఐ గిరిబాబుకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి: సిఐ వి.గిరిబాబును ఉదయగిరి సీతారాంపురం రెడ్డి సంఘ అధ్యక్షులు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావలి డివిజన్ లోనే క్లిష్టమైన కేసులను ఛేదిస్తూ అధికారుల మన్ననలు పొందుతూ సమాజంలో యువత చెడు మార్గంలో పడకుండా అక్రమాలకు తావు లేకుండా ప్రజలు పోలీసులు స్నేహపూర్వకంగా ఉండాలని కోరుకుంటే సిఐకు ఇలాంటి అవార్డులు ఎస్‌పి ద్వారా అందుకోవడం సంతోషదాయకమన్నారు. గతంలో ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి ఈ తరహా విధులు నిర్వహిస్తూ జిల్లా అధికారులు ప్రజల మన్ననలు పొందారని నేడు సిఐ గిరిబాబు అనేక విధాలుగా సమస్యలపై ఆఫీసుకు వచ్చినప్పుడు వారిని చిరునవ్వుతో పలకరిస్తూ ఓపికతో సమస్యలు విని పరిష్కారం చూపుతుండడం నాయకుల హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇలాంటి మరెన్నో ఉత్తమ ప్రతిభ అవార్డులు పొందుతూ ఉన్నత స్థాయిలు చేరుతూ ప్రజల మన్ననలు పొందాలని వారు కోరారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు, వైసిపి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కల్లూరి రాజారెడ్డి, సీతారాంపురం మండలం రెడ్డి సంఘం అధ్యక్షులు బేరి భాస్కర్ రెడ్డి, నాయకులు ఊఙ్జ సుధాకర్ రెడ్డి, బద్వేలు శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.


సిఐను సన్మానిస్తున్న దృశ్యం


నివాళులర్పిస్తున్న నాయకులు

కొండమూరి మస్తానయ్య వర్ధంతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: కామ్రేడ్ కొండమూరి పెద్ద మస్తానయ్య పార్టీ శ్రేయస్సు కోసమే పనిచేశారని సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు,కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు గంటా లక్ష్మీపతిలు అన్నారు. గురువారం పట్టణంలోని చెర్లో రమణారెడ్డి భవన్ సిపిఎం కార్యాలయంలో కామ్రేడ్ పెద్ద మస్తానయ్య 18వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత సిఐటియు జిల్లా నాయకులు జీవి శివప్రసాద్ ఆధ్వర్యంలో పెద్దమస్తానయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు కొండమూరి హజరత్తయ్య మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సందాని, సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, సిపిఎం నాయకులు ఆళ్ల హజరత్తయ్య, వాగాల శ్రీహరి, విద్యుత్ యూనియన్ నాయకులు బాలకొండయ్య ,పెంచలరావు, జెవివి నాయకులు మురళి కష్ణ, హరికృష్ణ, యుటిఎఫ్ నాయకులు శివప్రసాద్, మహబూబ్ బాషా, గద్దర్ బాబు రమణయ్య పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఫ్యాప్టో సదస్సును విజయవంతం చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: నెల్లూరులోని టౌన్ హాల్ ప్రాంగణంలో వచ్చే నెల 2వ తేదీ ఫ్యాప్టో జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగే జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఆ యూనియన్ జిల్లా చైర్మన్ ఎ. సురేంద్ర రెడ్డి కోరారు. గురువారం స్థానిక మేదా పాఠశాలలో జిల్లా సదస్సు విజయవంతం చేయడానికి ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ సిపిఎస్ రద్దు చేయకపోవడం, 11వ పిఆర్సి బకాయిలు చెల్లించకపోవడం, డిఏ బకాయిలు చెల్లించలేదన్నారు. 117 జిఒ ద్వారా ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసి వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దుచేసి పేద విద్యార్థులకు గుణాత్మక విద్యను దూరం చేసిందన్నారు. పై సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వానికి తెలియజేయడానికి జూలై రెండవ తేదీ ఆదివారం సదస్సు ఏర్పాటు చేశామన్నారు. ఎక్కువ మంది ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.. ఫ్యాప్టో కార్యవర్గ సభ్యుడు బి. శివప్రసాద్ మాట్లాడుతూ చట్టబద్ధమైన 12వ పిఆర్సిని వెంటనే నియమించాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉపాధ్యా యులను మానసికంగా హింసించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఫ్యాప్టో సభ్య సంఘాల బాధ్యులు వెంకటేశ్వర్లు రెడ్డి, హెచ్. మురళీకృష్ణ, వెంగయ్య, మహబూబ్ బాషా, మల్లికార్జున, సుబ్బారెడ్డి, మురళి, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి: తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కరపత్రాలను కాకర్ల ట్రస్టు సభ్యులు పంపిణీ చేశారు. గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్ ఇంటింటా ట్రస్ట్ సభ్యులు కరపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా లోకేష్ పాదయాత్ర నియోజకవర్గంలో జరుగుతుందని అందులో భాగంగా వైసిపి రాక్షస పాలన ప్రజలకు వివరిస్తూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాలు రైతుల అభివద్ధి కోసం ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కరపత్రాలను టిడిపి నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ సూచన మేరకు ట్రస్టు సభ్యులు ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తుమ్మల కిరణ్ హరికష్ణ జల్పాయాదవ్ పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

పలువురికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-జలదంకి: మండలంలోని కమ్మవారిపాలెంలో కాకర్ల ట్రస్ట్ వైద్య సేవలు గురువారం నిర్వహించారు. పరిమి శ్రీహరి నాయుడు, కొండప నాయుడు తదితరుల ఆధ్వర్యంలో కాకర్ల ట్రస్టుకు చెందిన సంజీవని ఆరోగ్య రథం కమ్మవారిపాలెం గ్రామానికి వచ్చింది. ఎక్కువ సంఖ్యలో వివిధ అనారోగ్య సమస్యలతో ఉన్నవారు వైద్య సేవలు పొందారు . వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నటువంటి 180 మందికి సేవలను అందించి వారికి మందులను పంపిణీ చేశారు.కంటికి సంబంధించిన సేవలను 136 మందికి సేవలను అందించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఇది 40మెడికల్ క్యాంపు కాగా మండలంలో 9వ మెడికల్ క్యాంపు గా జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న కాకర్ల సురేష్ అందరిని పలకరిస్తూ అందరిలో ఒకరిగా కలిసిపోయారు. వేములపాడు గ్రామానికి చెందిన వివాహం సందర్భంగా పెళ్లి కానుక కింద కాకర్ల ట్రస్ట్ అధినేత సురేష్ 10వేలు అందజేశారు. గుండె సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న చేవూరి సుబ్బారాయుడికి రూ.10వేలు, మతిస్థిమితం కోల్పోయిన దంపతులు కరణం రమేష్ విజయమ్మలకు రూ.5వేలు నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. కార్యక్రమంలో హరిబాబు, పరిమి ప్రతాప్, మలినేని బాలకష్ణ, మక్కిల లక్ష్మీ నాయుడు, కాసు చెంచు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలోని పది స్థానాల్లో టిడిపి జయభేరి ఖాయం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి
టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర 2వ తేదీ మధ్యాహ్నం నెల్లూరు రూరల్ పరిధిలోని కాకుపల్లికి వస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజల మొత్తం చూపు నెల్లూరు రూరల్ పైనే కేంద్రీకతమైందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు మాగుంట లేఔట్ లోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం రూరల్ పరిధిలోని 18 గ్రామ పంచాయతీ టిడిపి నేతలు కార్యకర్తలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలో యువ గళం పాదయాత్రను న భూతో న భవిష్యత్తు అనే విధంగా నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ చర్చించుకునే విధంగా ఈ యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి ఆదరణ మరింత పెరిగిందని సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి పది స్థానాల్లో టిడిపి విజయభేరి ఖాయమన్నారు.టిడిపి నేతలు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేస్తేనే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతామన్నారు. కాకుపల్లి గ్రామం నుంచి అనిల్ గార్డెన్స్ వరకు పాదయాత్ర సాగుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ కళాజాతాలు, సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. టిడిపి జిల్లా నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్‌లో జరిగే పాదయాత్రను రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ చర్చించుకునే విధంగా ఉండాలన్నారు. ఆ స్థాయిలో ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ప్రదీప్, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, సారంగం తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ఆత్మకూరులో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

పలుచోట్ల బక్రీద్ వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: పట్టణంలోని పలు ప్రాంతాలలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు నిర్వహించారు. గురువారం బక్రీద్ పండుగ పురస్కరించుకొని ముస్లిములు భక్తిశ్రద్ధల నడుమ ఆత్మకూరు ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు అనంతరం పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ అలింగనం చేసుకున్నారు. మత పెద్దలు బక్రీద్ విశిష్టతను వివరించారు. బక్రీద్ పండుగ త్యాగాలను ప్రత్యేకంగా నిలుస్తాయని తెలిపారు. సంతోషాన్ని ప్రజలందరికీ ఇచ్చినప్పుడే సార్థకత చేకూరుతుందని సందేశాన్ని బక్రీద్ పండుగ విశిష్టత తెలుపుతుందన్నారు. కార్యక్రమంలో పట్టణంలోని పలు ప్రాంతాల ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

బిట్రగుంట: బోగోలు మండలంలోని మసీదులలో బక్రీద్ పండగ పర్వదిన సందర్భంగా ఇబ్రహీంపేట, బోగోలు ,చెంచులక్ష్మి పురం , నాగులవరం, జక్కపల్లి గూడూరు, తాళ్లూరు, పాత బిట్రగుంట గ్రామాలలోని ముస్లిం సోదరులు గురువారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

మర్రిపాడు: మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.మండలంలోని పలుగ్రామాలలోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి అల్లా పై ఉన్న విశ్వాసాన్ని చాటుతూ త్యాగాలకు మారు పేరుగా ముస్లింలు ఈ పర్వదినాన్ని జరుపుకున్నారు. ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపు కున్నారు.

వరికుంటపాడు: మండలంలోని పెద్దిరెడ్డిపల్లి, తూర్పు బోయమడుగుల, హుస్సేన్ నగర్, తోటల చెరువుపల్లి ,తిమ్మారెడ్డిపల్లి, విరువూరు, తదితర గ్రామాలలో ముస్లిములు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. తొలి ఏకాదశి పండుగ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో ఆలయాల్లో మహిళలు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉదయగిరి: త్యాగాలు ప్రతీక బక్రీద్ రోజున అందరి ఆశీస్సులు జగనన్నకు అందించాలని నియోజక వర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి కోరారు.గురువారం స్థానిక ఈద్గా మైదానంలో బక్రీద్ ప్రార్థనలో ఆయన పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగాలు ప్రతీక అయిన బక్రీద్ పండుగ సందర్భంగా గొప్ప వ్యక్తులు ప్రార్థనలు చేసిన చారిత్రక ఈద్గా మైదానంలో అందరితో కలిసి ప్రార్థన లో పాల్గొనడం సంతోష దాయకం మన్నారు.ఒకటవ తేదీ ఉదయగిరి లో జరిగే ర్యాలీ సభ జరుగుతుందని అందరూ పాల్గొనాలని తెలిపారు. అనంతరం రాజగోపాల్ రెడ్డి ని ముస్లిం పెద్దలు శాలువా కప్పి అభినందించారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు నజిమొహిద్దీన్, షేక్ గాజుల తాజుద్దీన్, జెవివి నాయకులు షేక్ దస్తగిరి అహ్మద్, వైఎస్ఆర్ కాంగ్రెస్ యువజన విభాగం నాయకులు షేక్ షర్ఫుద్దీన్, పంచాయతీ ఉపాధ్యక్షుడు ముర్తుజా పాల్గొన్నారు.

కొడవలూరు : త్యాగం భక్తి కరుణ విశ్వాసం గుణాలను పెంపొందించేదే బక్రీద్ పండుగ అని డీసీఎంఎస్ చైర్మన్ వీధి చలపతిరావు పేర్కొన్నారు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని నార్త్ రాజుపాలెం దీన్నే మసీదు యూత్ అధ్యక్షుడు సయ్యద్ రఫీ నార్తు రాజుపాలెం బీసీఆర్ అతిథి గహంలో గురువారం బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ అల్లా దయతో ముస్లిం సోదరులంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం, బుచ్చిరెడ్డిపాలెం మండలం, 19 నుండి 29 వరకు దాతలు సహకారంతో జరగనున్న శ్రీ కామాక్షితాయి అమ్మవారి కోటికుంకుమార్చన మహా యజ్ఞం కార్యక్రమం ఆహ్వాన పత్రికలు గురువారం ఉదయంకోవూరు శాసన సభ్యులు శ్రీ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి నివాసంలో ఆవిష్కరించారు. .కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు తిరుమూరు సుప్రజ, బట్టేపాటి విజయమ్మ, గుమ్మా రఘురామయ్య, ఆములూరు విమల, గుంటూరు కామేశ్వరి, కాగొల్లు పద్మ, ఆలయ అర్చకులు, వేదపండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణ మాదిగ పర్యటనను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కలిగిరి: జూలై 9వ తేదీన ఉమ్మడి నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా ఉదయగిరి నియోజకవర్గ స్థాయి సన్నాహ సభ వింజమూరు మండలంలోని గుండెమడకల గ్రామంలో జరుగు సన్నాహ సభ మరియు డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అభినవ అంబేద్కర్ వ్యవస్థాపక అధ్యక్షులు మహాజన నేత మంద కష్ణ పాల్గొంటారని తెలిపారు. నందిపోగు వెంగళరావు మాదిగ ఆధ్వర్యంలో మండల సమీక్ష సమావేశం కలిగిరి ఆర్అండ్ బంగ్లాలో నిర్వహించారు. అనుభంద సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

భ.ని.కా.సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కోవూరు: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆసంఘం జిల్లా కార్యదర్శి అల్లాడిగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కమిటీ జనరల్ బాడీ సమావేశం గురువారం కామ్రేడ్ సీతాపోలయ్య భవనంలో నిర్వహించారు. ఈసమావేశానికి అల్లాడిగోపాల్, నియోజకవర్గ మహిళా సంఘం నాయకురాలు సుజాతమ్మ పాల్గొన్నారు. సుజాతమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ మహిళలకు జీతాలు సకాలంలో ఇవ్వా లని, పెండింగ్‌లో ఉన్నటువంటి బకాయిలు వెంటనే ఇవ్వాలన్నారు. సర్వీస్‌లో ఉండి చనిపోయిన కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, బీమా అమలు చేయాలని కోరారు. భ.ని.కా. జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్ మాట్లాడుతూ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంక్షేమ బోర్డు వైపు నుంచి కార్మికులకు రావాల్సిన సంక్షేమ బోర్డు వైపు నుంచి పరిహారాన్ని వెంటనే చెల్లించాలని, అదే విధంగా కార్మికు లంతా ఏకంగా ఉండాలని చెప్పారు. సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు హరి, అఫ్రోజ్, చాంద్ బాషా, ఎస్‌కె కాలేషా, ఎస్‌కె బాబు, కరీముల్లా, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అల్లాడిగోపాల్

ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం. బిట్రగుంట పోలీస్ స్టేషన్లో గురువారం బాధ్యతలను ఎస్ఐ శేఖర్ బాబు చేపట్టారు. నెల్లూరు దిశ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఆయన సాధారణ బదిలీ కింద బిట్రగుంట పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. బోగోలు మండలంలోని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు మండలంలో ఎక్కడ జరిగిన 100 నెంబర్‌కు గాని ,బిట్రగుంట పోలీస్ స్టేషన్ కు సమాచారం తెలపాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

గడప గడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-అల్లూరు: స్థానిక వినాయక నగర్‌లో గురువారం కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గడప గడప కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడుతున్నారని తెలిపారు. అందులో భాగంగా అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి ప్రజలకు అందిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రం అభివద్ధి జరగాలంటే మరొకసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. నాడు-నేడు, అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన విద్యార్థుల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి విద్యకు పెద్దపేట వేస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ దండా కష్ణారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, షేక్ ఉస్మాన్ షరీఫ్, భాస్కర్, చెంతాటి శ్రీనివాసులు, పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: భవిష్యత్‌కు గ్యారంటీ చైతన్య రథయాత్రను విజయవంతం చేయాలని మాజీ ఎఎంసి చైర్మన్ మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లి తన నివాసంలో మన్నేటి కొండాయపాలెం పంచాయతీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం 30న కొండాయపాలెం పంచాయతీలో భవిష్యత్‌కు గ్యారంటీ చైతన్య రథయాత్రను ఏర్పాటు చేశారు. రాష్ట్రం అన్ని విధాలుగా అభివద్ధి చెందాలంటే మళ్లీ తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావాలన్నారు. ప్రతి టీడీపీ కార్యకర్త ఓ సైనికుడిలా పనిచేసి పార్టీ గెలుపునకు కషిచేయాలని పిలుపునిచ్చారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివద్ధి పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్లాలని కోరారు. అందులో భాగంగా నిర్వహించే భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర ప్రతి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనే విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఉన్నేమద్దెల కుమారి, సర్పంచ్ వరలక్ష్మి, సీనియర్ తెలుగుదేశం నాయకులు ఓబుల్ రెడ్డి , నారాయణ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

2న అరుణాచలం గిరిప్రదక్షిణకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-కావలి:
కావలి ప్రాంత ప్రజల చిరకాల కోరిక మేరకు ప్రతి పౌర్ణమికి అరుణాచలం గిరిప్రదక్షిణకు వెళ్లే భక్తులు, యాత్రికుల సౌకర్యార్థం ప్రతి నెలా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నామని ఎపిఎస్ఆర్‌టిసి డిపో మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. గురుపౌర్ణమి రద్దీ దష్ట్యా జులై 2వ తేదీన రెండు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసామని తెలిపారు. ఈబస్సులు జులై 2వ తేది ఉదయం 8గంటలకు కావలిలో బయలుదేరి రాత్రికి అరుణాచలం చేరుతాయని పేర్కొన్నారు. గిరిప్రదక్షిణ అనంతరం తిరిగి బయలుదేరి 3వ తేదీ సాయం త్రానికి కావలికి వస్తాయన్నారు. ఈ సర్వీసులకు సీట్ రిజర్వేషన్ చేయడం ప్రారంభించామన్నారు. గిరిప్రదక్షణకు వెళ్ళ కావలి ప్రాంత ప్రజలు, భక్తులు ముందుగా రిజర్వేషన్ చేయించుకోవాలని కోరారు.

తాగునీరందిస్తున్న దృశ్యం

తాగునీరు సరఫరా

ప్రజాశక్తి-కావలి: పట్టణం పరిసర ప్రాంతమైన కాలేరు గుంట సమీపంలో రోడ్డు పక్కన పట్టలతో ఇళ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్న గిరిజనులకు మంచినీటి సదుపాయం లేక అవస్థలు పడుతున్నారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా కావలి నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి తెలియజేశారు. సంయుక్త సేవాసంస్థ సభ్యుల సహకారంతో అక్కడున్న ఏడు కుటుంబాలకు అవసరమైన నీటి డ్రమ్ములను వితరణ చేయడం చేశారు.వెంటనే స్పందించిన శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆర్‌డిఒకి తెలియజేశారు.ఆర్‌డిఒ మున్సిపల్ కమిషనర్ తెలియజేసిన వెంటనే కాలేరు గుంట గిరిజనులకు మంచినీటి ట్యాంకుని పంపించారు. కార్యక్రమంలో సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, ఉపాధ్యక్షుడు గంధం ప్రసన్నాంజనేయులు, లెక్చరర్ మార్క్స్, దుర్గారావు పాల్గొని అందరికీ డ్రమ్ములు అందజేసి నీళ్లు పట్టడం జరిగింది. పేదలకు అవసరమై నీళ్ల డ్రమ్ములను వితరణ చేసిన సంయుక్త సేవా సంస్థసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

తొలిప్రేమ సినిమాను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-కావలి.: పవన్ కల్యాణ్ నటించిన తొలిప్రేమ సినిమా 30వ తేదీకి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఉదయం మరలా రిలీజ్ చేస్తున్నారని ఈ సినిమా ను పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ ,జనసేన నేతలు కార్యకర్తలు విజయవంతం చేయాలని పట్టణ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీనాధ్ పిలుపునిచ్చారు. గురు వారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ తొలిప్రేమ ఫ్యాన్స్ షో శుక్రవారం ఉదయం 8 గంటలకు స్రవంతి థియేటర్ లో మాత్రమే ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ షోను ప్రతి పవన్ కళ్యాణ్ అభిమాని పాల్గొని జయప్రదం చేయాలన్నారు.కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభి మానులు మణికంత, ఆజామ్, ఆగస్టిన్, వంశీ, మంద శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ లింకు డాక్యుమెంటు పోయినది

నా క్లయింట్ అయిన **నెల్లూరు పద్మ,** భర్త **కమలాసింగ్,** నివాసం : బొందిలివీధి, డోర్ నెం.21/521, జెండా వీధి, నెల్లూరు సిటీ వాస్తవ్యులు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయింట్ **తేదీ: 2-6-2023** న జెండా వీధి నుండి చిన్న బజార్ దగ్గర జెరాక్స్ కొరకు తీసుకొని మోటారు బైక్‌లో పోవుచుండగా మార్గమధ్యలో **ఒరిజినల్ లింకు రిజిష్టరు దాక్యుమెంటు నెం.6051/2004** నెల్లూరు సబ్ రిజిష్ట్రార్‌కు సంబంధించిన లింకు డాక్యుమెంటు పోయినది. ఈ ఒరిజినల్ రిజిష్టరు లింకు డాక్యుమెంటు ఎవ్వరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగిన పారితోషకం పొందగలరు.

పి. అయ్యపరెడ్డి, బి.కాం., బి.ఎల్.,
న్యాయవాది, ఫత్తేఖాన్‌పేట, నెల్లూరు.
సెల్: **79817 04832**

కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
C.M.A.No. 1 /2023

సుబ్బిశెట్టి వెంకట మోహన రావు
వగైరాలు - అప్పిలెంట్స్
Vs
షేక్.దస్తగిరి
వగైరాలు - రెస్పాండెంట్స్

టు,
R2. **షేక్.సుభాషిని,** తండ్రి **దస్తగిరి,** పెద్దపవని గ్రామం, లింగసముద్రం మండలం, పూర్వ ప్రకాశం జిల్లా, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
అయ్యా,
పై నెంబరు అప్పీలులో నీవు రెండవ రెస్పాండెంటు అయి ఉన్నావు. పై నెంబరు అప్పీలు నీ నోటీసు నిమిత్తం **తే04-07-2023**దిన వాయిదా వేయబడివున్నది. కావున పై తేదీ **ఉదయం 10-30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట నీవు గానీ, నీ తరపున నీ ప్లీడరు గానీ హాజరై నీ తాలూకు సంజాయిషీ తెలుపుకొనవలసినది. లేనియెడల పై దావా నీ పరోక్షమందు తీర్మానింతురు.

కె. రాజశేఖర్ రెడ్డి
అప్పీలుదారుడు ప్లీడరు గారు
కందుకూరు

కందుకూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No. 886 /2022

కుంచాల మంగమ్మ - వాది
Vs
వల్లెపు శ్రీనివాసులు - ప్రతివాది

టు,
వల్లెపు శ్రీనివాసులు, తండ్రి **చిన్న వెంకట సుబ్బయ్య,** తెట్టు రోడ్డు, గుడ్లూరు గ్రామం, గుడ్లూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
అయ్యా,
పై నెంబరు దావా పరిహారం నీ నుంచి రాబట్టుటకు ఫైదావాలో నీపైన డిక్రీ రాయచేయు కోరి వాది పై దావా దాఖలు చేసినందుకు నీకు నోటీసు నిమిత్తం **తే03-07-2023**దిన వాయిదా వేయబడివున్నది. కావున పై తేదీ **ఉదయం గం॥ 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట నీవు గానీ, నీ తరపున నీ ప్లీడరు గానీ హాజరై నీ తాలూకు సంజాయిషీ తెలుపుకొనవలసినది. లేనియెడల పై దావా నీ పరోక్షమందు తీర్మానింతురు.

కె. రాజశేఖర్ రెడ్డి
వాది ప్లీడరు గారు
కందుకూరు